విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 1, సెప్టెంబరు 2025

సీజనల్ వ్యాధులతో ప్రభుత్వ ఆసుపత్రి రోగులతో కిటకిట

- సిబ్బంది కొరతతో సతమతమవుతున్న డాక్టర్లు, - ఆసుపత్రిలో రోగులు ఎక్కువ.. సిబ్బంది తక్కువ

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ ప్రభుత్వాసుపత్రిలో గత 10 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రతిరోజు వందల కొద్ది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కడుతున్నారు. ఆసుపత్రి చిన్నది కావడంతో రోగులు బయట వరకు నిలబడా లన్న పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వలన డాక్టర్లు నానా తంటాలు పడుతున్నారు. గత ఏడాదిలో ప్రభుత్వాసుపత్రికి రావాలంటేనే ప్రజలు భయపడేవారు డాక్టర్ ఎవరు అందుబాటులో ఉండేవారు కాదు. ఈ ఏడాది డాక్టర్స్ అందుబాటులో ఉన్నందువల్ల ప్రభుత్వాసు పత్రికి ప్రతిరోజు రోగుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండడం వలన, వర్షలతో ప్రజలు చిన్నపిల్లలు ప్రతి ఒక్కరికి తలనొప్పి, జ్వరం, జలుబు, కాళ్ళు నొప్పులతో ప్రతిరోజు వందల్లో రోగులు హాస్పిటల్‌కి వస్తున్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వందల కొద్దీ రోగులు తరచూ వస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు తగ్గట్టుగా స్టాఫ్ లేదు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండడం వలన ప్రభుత్వ ఆసుపత్రిపై రోగులకు ప్రజలకు నమ్మకం ఏర్పడింది... ఇదే విషయం డాక్టర్ షరీఫ్‌ని అడుగగా సీజనల్ రోగాల వలన గత పది రోజుల నుండి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు, ఆసుపత్రిలో రోగుల తగ్గట్టుగా స్టాఫ్ లేనందున చాలా ఇబ్బందికరంగా అవుతున్నదని, ఒక డాక్టర్ తక్కువగా ఉన్నారు.

ఒక హెడ్ నర్స్ లేరు,ఇద్దరు స్టాఫ్ నర్సులు కూడా లేరు,ముఖ్యంగా చిన్నపిల్లల డాక్టర్ అసలే లేరు, మొత్తంగా 50 శాతం సిబ్బంది తోనే వైద్యం ప్రజలకు అందిస్తూ ఆసుపత్రిని నడుపుతున్నా మని అన్నారు, ఇదిగాక భవనం కూడా చాలా చిన్నది కావడంతో రోగులకు కూర్చోవడానికి నిలబడడానికి వీలులేని పరిస్థితిగా తయారైందని అలాగే ఉన్న సిబ్బందితోనే అందరూ కలిసి వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ షరీఫ్ తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు ఇది గమనించి కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి వైద్యులను సిబ్బందిని నియమించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సంపూర్ణ వైద్యం అందే విధంగా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

అప్పుల భారంతో ఆత్మహత్య

విశాలాంధ్ర- కళ్యాణ దుర్గం: కుటుంబ పోషణ కోసం రకరకాల వ్యాపారాలు చేసి నష్టాలు పాలైన మఠం శ్రీకాంత్ (52) అనే వ్యక్తి తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఆది వారం ఉదయం కళ్యాణదుర్గం పట్టణంలో జరిగిన ఈ సంఘటన విషాదాన్ని నింపింది. పట్టణంలో ఎస్టిడి నిర్వహకుడిగా మూడు దశాబ్దాల పాటు అందరికీ సుపరిచితుడుగా ఉంటూ ప్రైవేట్ ఏజెంట్ చిట్స్ నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులు పాలైనట్లు స్నేహితులు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో భార్య, కుమారుడు, కుమార్తెలతో సరదాగా మాట్లాడుతూ ఉండగానే మేడపై నుండి కింద ఇంట్లోకి వచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఎంతసేపటికి కనిపించకపోవడంతో భార్యాపిల్లలు కింద ఇంట్లో చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిన శ్రీకాంత్‌ను కిందకు దించి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు పోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ద్వారా ఫిర్యాదు అందడంతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సోమవారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని కలెక్టరు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు చేరుస్తామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని తప్పులు లేకుండ పూరించాలన్నారు. మరోసారి ఇచ్చే అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి అర్జీలను మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యంగా భూమి ఆక్రమణ

వైసీపీ నాయకుల ఆగ్రహం

విశాలాంధ్ర-ఉరవకొండ : విడపనకల్లు మండలం వేలుపుమడుగు గ్రామ పొలంలో సర్వేనెంబర్ 141లో పి.జయకుమార్‌కి చెందిన 21-05 ఎకరాల భూమిని జనార్ధన పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ రాయంకి జనార్ధన నాయుడుతో పాటు ఆయన అనుచరులు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమిని ఆక్రమించు కున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఆదివారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో వైసీపీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పార్టీ రాష్ట్ర కురుబ సంఘం మాజీ డైరెక్టర్ కొడికి గోవిందు అల్లుడు పి.జయ కుమార్ 2023 జూన్ 30వ తేదీన కాశీ పట్ల గుండురావు శర్మ కుమారులు సాయి ప్రసాద్, వెంకట శర్మ, భాను ప్రకాష్ రావుకు చెందిన భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించు కున్నారన్నారు. ఈ భూమి ఆలయానికి సంబంధించిం దని సర్పంచ్‌తో పాటు మరి కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలు చేసి భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. 141 సర్వే నంబర్లు మొత్తం విస్తీర్ణం 42బి 21 ఎకరాలు కాగా ఇందులో విజయ్‌కుమార్ 21-05 ఎకరాలను కొనుగోలు చేయగా మిగిలిన 21-05 ఎకరాల భూమిని కోనంకి వెంకట రామన్న, పప్పూరు బాలకొండ అనే వ్యక్తులు కూడా కొనుగోలు చేశారని ఆ భూమి వదిలేసి జయ కుమార్ కొనుగోలు చేసిన భూమి మాత్రమే దేవాలయానికి చెందిందని మాట్లాడడం శోచనీయమన్నారు. 2023 నుంచి జయ కుమార్ భూమిని సాగు చేసి పంట పండిస్తున్నాడని.. అయితే 2024లో రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో జయకుమార్ మామ గోవిందు వైసీపీ పార్టీలో ఉన్నందుకే అతనిపై కక్ష సాధింపుతో అల్లుడు భూమిని అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని విత్తనం సాగు చేశారని ఆరోపించారు. తమ వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలను కూడా ఉన్నత స్థాయి రెవిన్యూ అధికారులకు అందించడంతో పాటు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించామన్నారు. జిల్లా రెవిన్యూ పోలీస్ అధికారులు కూడా దౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని బాధితుడికి భూమిని స్వాధీనం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఏసి ఎర్రిస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, వైసీపీ జిల్లా కార్యదర్శి మల్లెల జగదీష్, పార్టీ నాయకులు ఓబన్న, సుంకన్న, మర్రి స్వామి, డిష్ వెంకటేశులు, డిష్ సురేష్ కమ్మటి రామాంజనేయులు, రమేష్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రేస్‌ల నిర్వహణ కాదు.. పర్యాటక అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గంలో రేసులు నిర్వహించడం మా ఉద్దేశం కాదని పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మోటార్ స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ గతంలో కుప్పంలో కూడా ఇలాంటి ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించారని, ఆ విజయంతో అక్కడ 50 ఎకరాల స్థలం పర్యాటక అభివృద్ధికి కేటాయించబడిం దన్నారు. మేము చేసే ప్రతి పని ప్రజల అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి కోసమే జరుగుతుందని తెలిపారు. ఇటీవల నార్పల, శింగనమల ప్రాంతాల్లో జరిగిన స్పోర్ట్స్ కార్లు, బైక్ రేసులు ప్రజల్లో విశేష ఆకర్షణ కలిగించాయి. యువత పెద్ద ఎత్తున వీక్షించడానికి తరలి వచ్చారు. అయితే, గ్రామస్తులు వ్యక్తం చేసిన ఆందోళనలను గౌరవిస్తున్నామని, ఈవెంట్ నిర్వహణలో అన్ని అధికార అనుమతులు, మెడికల్ డాక్టర్లు అందుబాటులో ఉంచడం, వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈవెంట్‌ను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మోటార్ స్పోర్ట్స్ సంస్థ సురక్షితంగా నిర్వహించిందన్నారు. ఈవెంట్‌లో ఐశ్వర్య పిశాయ్ 3 సార్లు వరల్డ్ ఛాంపియన్, నికిత తమేలే - ఇటీవలి ఇండోనేషియన్ ర్యాలీ విజేత, పోబే - అరుణాచల్ నుండి ప్రముఖ రైడర్‌లు ఉండటం శింగనమల నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. మా ఉద్దేశ్యం రేసులను ప్రోత్సహించడం కాదని, శింగనమల నియోజకవర్గాన్ని పర్యాటక స్థలంగా, సాంస్కృతిక, క్రీడా, పర్యాటక రంగాలలో కొత్త అవకాశాలను సృష్టించే దిశగా మాత్రమే ఈవెంట్ ప్రదర్శన రూపంలో జరిగిందని,ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అత్యంత ప్రాధాన్యమని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-ఉరవకొండ: విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో శ్రీరామలింగేశ్వర దేవస్థానం మరియు పెద్దమ్మ ఆలయంలో చవితి ఉత్సవాలలో భాగంగా కొలువైన గణ నాథుడి నిమజ్జనోత్సవం కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగింది. వీరశైవ లింగాయతులు ఆధ్వర్యంలో భక్తిగీతాలతో నిర్వహించిన భజన కార్యక్రమం గణనాథుని శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా వాల్మీకిలు ఆధ్వర్యంలో గణనాథుని వీడ్కోలులో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఉట్టికొట్టేందుకు యువత పోటీపడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు భక్తులను, గ్రామప్రజలందరినీ చూడముచ్చటగా, మనోహరం గా ఆకట్టుకున్నాయి. గణేష్ మహారాజు శోభాయాత్ర అనంతరం గణనాథుడు గంగమ్మ ఒడిలోకి చేరాడు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రూ.70 వేలు పలికిన వినాయక లడ్డు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ రంగా వీధిలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం లడ్డు 70 వేల రూపాయలు పలికింది. ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం రాత్రి లడ్డును వేలం నిర్వహించగా పట్టణానికి చెందిన గోల్డ్ షాప్ బబ్లు రూ.70 వేలకు పాటపాడి దక్కించుకున్నారు. అలాగే వినాయకుని యొక్క వెండి చైను, ఉంగరంను గట్టు ధనంజయ అనే భక్తుడు రూ.18516 రూపాయలకు దక్కించుకున్నారు. వినాయకుని వెండి కడియం కొమ్మసాని మల్లికార్జున రూ.15016లకు, స్వామి వారి శాలువా బుసన్న గారి నవీన్ రూ.11,116లకు స్వామి వారి కండువాను బత్తల కిరణ్ చంద్ర అనే భక్తుడు రూ.4 వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఈ వేలం పాటలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వినాయకుని లడ్డూ దక్కించుకున్న తలారి నాగేష్

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద ప్రతిష్ఠించిన గణనాథుని విగ్రహం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రాయలచెరువు గ్రామ సర్పంచ్ తలారి అరుణ భర్త వైసిపి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి నాగేష్ లక్ష 20 వేల రూపాయలకు వినాయకుని లడ్డు దక్కించుకున్నారు. కమిటీ వారు తలారి నాగేష్ గణేశుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటాయని వినాయకుడి కృపతో అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు కలగాలని పండితులు కమిటీ వారు ఆశీర్వదించారు.

కణేకల్‌లో...

విశాలాంధ్ర-కణేకల్లు : మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో చికనేశ్వర వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక స్వామికి ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఉంచి ప్రత్యేకంగా అలంకరించి కేరళ వారి మేళా తాళాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా దిగువ గేర్ వరకు వెళ్లి తుంగభద్రా హెచ్ఎల్సీ కాలువలో నిమజ్జనం చేశారు. సిఐ వెంకటరమణ గట్టి బందోబస్తు మధ్య నిర్వహించారు.

నా రూటే సపరేటు అన్నట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-గుంతకల్లు : మున్సిపల్ అధికారులు పారిశు ధ్య కాంట్రాక్టర్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు... కానీ మున్సిపల్ కమిషనర్ నయీమ్ మహమ్మద్ నా రూటే సపరేటు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఏఐటీయూసీ మున్సిపల్ కార్మికుల గౌరవ అధ్యక్షులు ఎం.వీరభద్ర స్వామి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ మునిసిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు వీరభద్రస్వామి, సీఐటీయూసీ సంఘం జిల్లా నాయ కులు నర్సయ్య ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ గుంతకల్ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులను 2006లో విధుల్లోకి కాంట్రాక్టు పద్ధతిన తీసుకున్నారని, వారు నెలకు 600 రూపాయలు జీతంతో గుంతకల్ పట్టణ ప్రజల మలమూత్రాలు శుభ్రపరుస్తూ విధులు నిర్వహించేవారు. కాలక్రమమైన ఆప్కాస్ విధానాన్ని తీసుకొని రావడం జరిగిందనీ అన్నారు . 2022లో ఆరు మంది ఆప్కాస్ వర్కర్లు రిటైర్డ్ మరణించిన వారి కి(ఎటువంటి నిబద్ధత లేకుండా) వారి సంతతిని విధుల్లోకి తీసుకున్నారని.. వారికి జాయినింగ్ ఉత్తర్వులు కూడా మున్సిపల్ చైర్మన్ భవాని ఇచ్చారన్నారు. అయితే నేటికి 13 మంది మున్సిపల్ ఆప్కాష్ పారిశుద్ధ కార్మికులు ఐదుగురి మరణం, ఎనిమిది మంది రిటైర్డ్ అయ్యారని వీరి సంతతిని విధుల్లోకి గతంలో మాదిరిగా తీసుకోవాలని అనేకమార్లు కమీషనర్‌కి, చైర్మన్‌కి ఎమ్మెల్యేకు విన్నవించగా కమిషనర్ కార్మికులను విధుల్లోకి తీసుకునే రూల్స్ లేవని చెప్పారన్నారు. అయితే గుత్తి, అనంతపురం, ధర్మవరం, తాడిపత్రి మరియు హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా 17 మందిని వారి సంతతికి ఉద్యోగం కల్పించారని అన్నారు .ఇన్ని మున్సిపాలిటీలో జరుగుతున్న గుంటకల్ మున్సిపల్ కమిషనర్ మాత్రం నా రూటే సపరేటు అన్నట్టుగా అనేక లోపాలను చూపుతూ విధులకు తీసుకోకుండా రెండేళ్లుగా కార్మికులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో కలిసి వచ్చే ట్రేడ్ యూనియన్లు, కుల సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి శ్రీకారం చుట్టబోతున్నామని మున్సిపల్ కమిషనర్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు జగదీష్, రంగ నాయుడు, శామ్యూల్, ప్రేమ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు చిన్న కొండయ్య, వాసు, వెంకటేశు, పెద్ద పెంచలయ్య పాల్గొనడం జరిగింది.

నానో యూరియాతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జిల్లాలో యూరియా కొరత ఎక్కువగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ద్రవరూప యూరియా (నానో యూరియా) వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. బొమ్మనహాళ్ మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న, వరి, కంది, మిర్చి, పంటల సాగు చేపట్టారు. అధిక దిగుబడుల కోసం ఏటా రసాయన ఎరువుల వినియోగం పెరుగుతుండటంతో దశల వారీగా ఎరువుల వినియోగాన్ని నియంత్రించడానికి నానో యూరియాను అందుబాటులోకి వచ్చింది. అయితే రైతులకు సరైన అవగాహన కల్పించక పోవడంతో దుకాణాల్లో చాలా చోట్ల ఇది కనిపించడం లేదు.

నానో యూరియా వినియోగం వల్ల దిగుబడులు పెరుగుతాయి. ఎరువుల రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయి. పర్యావరణ కాలుష్య సమస్యను అధిగమించడంతో పాటు నేల, గాలి, నీటి నాణ్యత మెరుగుపడుతుంది. గుళికల యూరియా కంటే ద్రవరూపంలోని నానో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా బస్తా యూరియాను రూ.267కి విక్రయిస్తుంది. అదే బహిరంగ మార్కెట్లో రూ.350 నుంచి రూ.425 వరకు అమ్ముతున్నారు. నానో ఎరువు డబ్బాను ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లొచ్చు. యూరియా 500 మి.లీ రూ.225 నుంచి రూ.249కి లభిస్తోంది. ఎకరాకు 550 మి.లీ సరిపోతుంది. ప్రభుత్వం డీఏపీ బస్తాను రూ.1,350కి విక్రయి స్తుండగా బయట మార్కెట్లో రూ.1,450-1,500వరకు అమ్ముతున్నారు. అదే డీఏపీ నానో ఎరువు లీటరు రూ.595లకు లభిస్తుంది. సాధారణ ఎరువులు అయితే బస్తాలు మోయాలి.

అవగాహన కల్పిస్తున్నాం... యూరియా వల్ల పంటలకు ఎంతో మేలు కలుగుతుందని వ్యవసాయ అధికారి సాయి కుమార్ తెలిపారు. మొక్కపై ద్రవరూపంలో సమపాళ్లలో పడి నత్రజని సక్రమంగా అందుతుంది. మండలంలో నానో యూరియా అందుబాటులో ఉంది. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

శింగనమలలో స్పోర్ట్స్ కార్లు.. బైక్ రేసింగ్

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గం పరిధిలోని నార్పల, శింగనమల ప్రాంతాలలో స్పోర్ట్స్ కార్లు, బైక్‌లు గగుర్లు పుట్టించే రేసింగ్‌లు ఆదివారం జరిగాయి, వేగవంతమైన స్పోర్ట్స్ కార్లు, బైకుల విన్యాసాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున యువత, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు. స్పోర్ట్స్ కార్లు, బైకుల గగుర్లు పుట్టించే స్టంట్స్, హై స్పీడ్ రేసింగ్‌లు నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి రేసింగ్ నిర్వహిస్తే, యువత ఆకర్షితులయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా గ్రామీణ ప్రాంతాల పరిధిలో ఇలాంటి రేసులు చేస్తే పిల్లలు ఆకర్షితులై వాటి వైపు మళ్లే అవకాశం మెండుగా ఉందని గ్రామీణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఘనంగా సంచార జాతుల ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-గుంతకల్లు: భారత ప్రభుత్వం సంచార జాతులను నేరస్థజాతుల నుండి డీనోటిపై చేసి విముక్తి జాతులుగా ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సంచార జాతుల మహిళా సంఘం ఆఫీస్‌లో సంచార విముక్తి అర్ధసంచార విముక్తి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైశ్రీనివాసులు హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంచార జాతులను బ్రిటిష్ ప్రభుత్వం 1871 సంవత్సరంలో దాదాపు 250 జాతులను నేరస్థజాతులుగా ప్రకటించి నిర్బంధించి సంచార జాతులను తీవ్రంగా అణిచివేసి, వారి అస్తిత్వాన్ని అభివృద్ధిని జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీసిందనీ అన్నారు. 1952న భారత ప్రభుత్వం ఈ జాతులను నేరస్థ జాతుల నుండి డి నోటిపై చేసి విముక్తి జాతులుగా ప్రకటించిందనీ అన్నారు.ఈ సందర్భంగా పురస్కరించుకొని సంచార జాతులు విముక్తి దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా అన్నారు.సంచార జాతులు భారతదేశ సంస్కృతి నాగరికత సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను కాపాడుతూ నిలబెడుతూ వచ్చినటువంటి గొప్ప జాతులు 70 శాతం సంచార జీవనంలోనే ఉంటున్నాయని అన్నారు. ఈ జాతులలో రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ప్రవేశం లేకుండా ఉందని, భారత రాజ్యాంగంలో చర్చి రాజ్యాంగ బద్ధ జాతులుగా గుర్తించి, విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 10 శాతం ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలినీ అన్నారు . వీరి సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించాలినీ సంచార జాతుల అట్రాసిటీ చట్టాన్ని తెచ్చి వీరిని సామాజిక వక్షత నుండి రక్షించాలినీ , రాష్ట్ర ప్రభుత్వం ఇందుకై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పంపాలి, రాష్ట్ర ప్రభుత్వం సంచార్జాతుల అభివృద్ధి మండల ఏర్పాటు చేసి దానికి నిధులు కేటాయించినీ వారి అభివృద్ధి కోసం పని చేయాలినీ , సంచార జాతుల కలలకు గుర్తింపు ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలసంత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్ష కుళ్లాయప్ప, మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందిరా దేవి, వంశరాజ్ సంఘం నాయకులు పులిగప్ప, సుబ్బయ్య, కృష్ణ, మాదాసి కురువ సంఘం నాయకులు కడియాల శివ, బండి శేఖర్, దాసరి సంఘం నాయకులు రామాంజనేయులు, గోసంగి కులం నాయకులు విజయ్, మహిళా సంఘం నాయకులు రత్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తక్షణమే ఆర్థిక బకాయిలు చెల్లించాలి

టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలులో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి పడ్డ నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి కమిషన్ నియమించాలని, పిఆర్సి కమిషన్ ఆలస్యం అయితే 30% మధ్యంతరం మృతి ప్రకటించాలని అలానే ఉపాధ్యాయులకు యాప్ ల పని భారం తగ్గించాలని, అసెస్మెంట్ పుస్తకాలను రద్దు చేయాలని, గత జూన్ నెలలో జరిగిన బదిలీల్లో, బదిలి పొందిన ఉపాధ్యాయులని రిలీవ్ చేయడానికి కొత్తగా ఎన్నికైన డిఎస్సీ ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలలకు కేటాయించి బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, తెలిపారు. గత సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకున్న ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బండారు నారాయణస్వామి, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్. ధనుంజయ, ఉరవకొండ మండల ప్రధాన కార్యదర్శి ఓబన్న, విడపనకల్లు మండల ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, విడపనకల్లు మండల పూర్వ అధ్యక్షులు బి.నజీర్ అహ్మద్, సీనియర్ ఏపీటీఎఫ్ నాయకులు ఎం.వెంకటేషులు, బి చంద్రశేఖర్, సాకే మునిస్వామి, కృష్ణ, రఘురాములు, లింగమూర్తి, రామాంజనేయులు, శ్రీనివాసులు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com కర్నూలు, సోమవారం 1, సెప్టెంబరు 2025

1న అర్హులైన వారందరికీ పింఛన్లు : కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : అర్హులైన వారందరికీ సెప్టెంబర్ 1న పింఛన్లు పంపిణీ చేయాలని కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఆగస్టుకు 2,64,384 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.115.68 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ రేపటి నుండి రెండు రోజులపాటు 544 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జరగనుందని వివరించారు. వివిధ కారణాల వలన అర్హత కోల్పోయిన 7,163 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అనర్హులైన వారందరికీ ప్రభుత్వం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మునిసిపల్ కమిషనర్ లాగిన్ ద్వారా ఆగస్టు 31వ తేదీ వరకు అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు.అప్పీల్ చేసిన వారందరికీ సెప్టెంబర్ 1,2 తేదీలలో యథాతథంగా పెన్షన్లు పంపిణీ చేయబడతాయన్నారు. అలాగే అప్పీల్ చేసుకున్నవారు తప్పనిసరిగా సెప్టెంబర్‌లో నిర్వహించ బడే రీ-అసెస్మెంట్ క్యాంపులకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. సమీప జిల్లా ఆసుపత్రి,ఏరియా ఆసుపత్రిలో వైద్యులచే పునఃపరిశీలన జరిపించుకోవాలని కోరారు. అందులో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వికలాంగత ధృవీకరించ బడిన వారు దివ్యాంగ పింఛన్ పొందడానికి అర్హులవుతారని వెల్లడించారు. మండల, మున్సిపల్ ప్రత్యేకాధికారులు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సమగ్రంగా పర్యవేక్షించి, ప్రతి అర్హుడికి పింఛను అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్న మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : నియోజకవర్గంలోని సోమందే పల్లి మండలం బ్రాహ్మణపల్లిలో సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేయ నున్నట్టు మంత్రి కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. మంత్రి గ్రామంలో పర్యటనకు వస్తే బొకేలు పూలహారాలు తేవద్దని, మంత్రి మీద అభిమానంతో ఏమైనా ఉంటే పేద విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు పెన్నులు సమాజానికి ఉపయోగపడే వస్తువులు ఇవ్వాలని మంత్రి కార్యాలయ సిబ్బంది కోరారు.

ఎంఈఓల బదిలీలు చేపట్టరా...?

- ఎంఈఓల బదిలీలు లేకపోవడంతో విద్యా వ్యవస్థ గాడితప్పుతోంది..!
- విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల ఆవేదన
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి

విశాలాంధ్ర-కదిరి : 2017 నుండి ఎలాంటి బదిలీలు లేకుండా కొనసాగుతున్న ఎంఈఓలను బదిలీలు చేపట్టడానికి విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులతో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహామూర్తి కోరుతున్నారు. ఎంఈఓల బదిలీలు చేపట్టకపోవడంతో విద్యావస్థ గాడి తప్పుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని శాఖల్లో బదిలీలు జరుగుతుంటే కేవలం విద్యా శాఖకు మాత్రం మినహాయింపు దేనికని ప్రశ్నిస్తున్నారు. రకరకాల సాకులు చూపించి ఎంఈఓ ల బదిలీలను వాయిదా వేయడం దారుణమని మేధావి వర్గాల విమర్శలు లేకపోలేదు.

గాడితప్పిన విద్యావ్యవస్థ..

దీర్ఘకాలికంగా మండలంలో తిష్ట వేసిన ఎంఈఓల వలన విద్యారంగం గాడితప్పిందని.. తల్లిదండ్రులు అంటున్నారు. గతంలో మండలానికి ఒక ఎంఈఓ ఉండేవారు. వైసిపి ప్రభుత్వం ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓల వ్యవస్థను తీసుకువచ్చింది. దీంతో ప్రతి మండలంలో ఇద్దరు ఎంఈఓల మధ్య సఖ్యత ఉన్నచోట విద్యా కార్యక్రమాలు సజావుగా జరిగేవి. ఒకరు అడ్మినిస్ట్రేషన్, మరొకరు అకాడమిక్ కార్యక్రమాలు చూసుకునేవారు. వైసిపి ప్రభుత్వం తీసుకు వచ్చిన ఇద్దరు ఎంఈఓల వ్యవస్థ చాలా మండలాలలో సఖ్యత లేక కొమ్ములాట్లకు దారితీస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం ప్రతి మండలంలో ఇద్దరు ఎంఈఓల వ్యవస్థను గురించి పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఒకటిన్నర సంవత్సరం పూర్తి కావస్తున్న గాడి తప్పుతున్న విద్యావ్యవస్థను కాపాడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని సుదీర్ఘకాలం మండలాలలో పనిచేస్తున్న ఎంఈఓ లను రాష్ట్ర విద్యా శాఖ ఆలస్యం చేయకుండా తక్షణం బదిలీల ప్రక్రియను చేపట్టాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కూలీలు మృతి..

పలువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని మైల్ సముద్రం గ్రామ సమీపంలోనే రోడ్డు మలుపు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలయే. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన కూలీలు చెన్నె కొత్తపల్లి మండలం వెంకటం పల్లి గ్రామానికి వ్యవసాయ కూలీ పనులకు ఆటోలో వెళుతుండగా 407 వాహనం డి కొనడంతో ఇందులో ప్రయాణిస్తున్న 12 మంది కూలీలలో ఇద్దరు మృతిచెందగా మిగతా పదిమందికి ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య చికిత్సలకు అనంతపురానికి తరలించారు. మృతి చెందినవారు మల్లెల లక్ష్మమ్మ 70, వల్లెపు లక్ష్మీనరసమ్మ 70, మీరు మృతిచెందగా. గంగమ్మ, మీనమ్మ, వెంకటమ్మ, లక్ష్మీదేవి, రాజేశ్వరి, వీరికి తీవ్ర గాయాలు ఆటో డ్రైవర్ గోపాల్కు, గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి సిఐ మారుతి శంకర్ తరలి వెళ్లి ప్రమాదం జరిగిన తీరుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని శవాలను పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల రాష్ట్ర జట్టుకు ధర్మవరం బాలిక ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పంజాబ్ రాష్ట్రంలో లూథియానా నగరంలో సెప్టెంబర్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు జరిగే 75వ జూనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు ధర్మవరం పట్టణానికి చెందిన బి. నీఖ్యశ్రీ ఎంపికైందని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రెటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట స్థాయిలో ఈ నెల ఆగస్టు 14 తేదీ నుండి 17 తేదీ వరకు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో జరిగిన ఇంటర్ డిస్టిక్స్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ జట్టు లో బి.నీఖ్యశ్రీ స్థానం సంపాదించి, రాణించి, నేడు రాష్ట్ర జట్టుకు ఎంపిక అవడం గర్వకారణం అని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రెటరీ జయ చంద్రారెడ్డి తో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, సెక్రటరీ వాయల్పాడు హిదాయతుల్లా, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

ఏపీటీఎఫ్ ధర్మవరం మండల శాఖ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-ధర్మవరం : మండల ఏపీటీఎఫ్ శాఖ కార్యవర్గాన్ని స్థానిక ఎన్జీవో హెూంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ ధర్మవరం మండల శాఖ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కె.బలరాముడు వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు మాట్లాడుతూ వెంటనే పిఆర్సి కమిటీ నియమించి ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకులు బి కే ముత్యాలప్ప మాట్లాడుతూ నూతన మూల్యాంకన విధానాన్ని రద్దుచేసి ఉపాధ్యాయులకు బోధన చేసే అవకాశాన్ని కల్పించాలని తెలియజేశారు. ఎన్నికల అధికారి కే.బలరాముడు జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎం.బయన్న, అధ్యక్షులుగా జి.శివానంద, ప్రధాన కార్యదర్శిగా కే.ఈశ్వరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా లక్ష్మీ నరసయ్య, భవాని, సంజీవప్ప, చంద్రశేఖర్, కవిత కార్యదర్శులుగా శ్రీరంగ ప్రసాద్, ఆదినారాయణ, స్వరూప, సి. ఆదినారాయణ, పెద్ద ఓబులేష్ జిల్లా కౌన్సిలర్స్‌గా నాగరాజు, తిప్పన్న, హేమంత్ కుమార్, శంకర్ నారాయణ, కళావతి, వాసు కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గురుమూర్తి, ఆడిట్ కమిటీ సభ్యులుగా కుళ్లాయప్ప, వెంకటేష్ నాయక్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కే.బలరాముడు అధికార పూర్వకంగా ప్రకటించారు. మండలంలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించు టకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య తెలియజేశారు.

భక్తిశ్రద్ధల నడుమ నిమజ్జనం

- ప్రతి హిందువుకు ఆనందం ..
- సత్య కుమార్ యాదవ్ కృషి ఫలితం..
- నియోజకవర్గ మంత్రి ఇన్‌చార్జి హరీష్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న గణపతి నిమజ్జన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య, ప్రశాంతంగా కొనసాగుతోంది. వేలాది మంది హైందవ భక్తులు తమ గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, నిమజ్జనం చేసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పట్టణంలో అద్భుతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నిమజ్జనం సౌకర్యార్థం రెండు భారీ క్రేన్లు ఏర్పాటు చేయడమే కాకుండా, పట్టణంలోని ప్రధాన కూడళ్ళు, వీధులు, చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిమజ్జనం సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయడం జరిగిందన్నారు. పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ, విద్యుత్ శాఖ తదితర సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం సాధించి, నిమజ్జనం సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ధర్మవరం చెరువులో గణేష్ నిమజ్జనాలు నిలిపివేయబడ్డాయి అని, అయితే, గత సంవత్సరం సత్య కుమార్ యాదవ్ ధర్మవరం ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆయన ఆదేశాల మేరకు ధర్మవరం చెరువులో గణేష్ నిమజ్జనాలు పునరుద్ధరించబడ్డాయి అని తెలిపేందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. హిందూ సమాజంలోని ప్రతి ఒక్కరు తమ సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ సంతోషంగా, ఆనందంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించు కునేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, శాంతియుతంగా సాగేందుకు వారు స్వయంగా ఊరేగింపుల దగ్గర నుండి చెరువు వద్ద నిమజ్జనం జరుగుతున్న వరకూ నిరంతరం పర్యవేక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసి సమస్యలు తక్షణమే పరిష్కరించారు. కార్యక్రమంలో వేలాది సంఖ్యలో పట్టణ ప్రజలు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, విగ్రహ నిర్వాహకులు పాల్గొన్నారు.

పట్టుదలతో విజయకిరీటాలను అందుకున్న ఆర్‌డీఓ మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టుదల, అకుంఠిత దీక్ష, జీవితంలో లక్ష్యం అనే వాటితో ఏదైనా సాధించవచ్చునని ధర్మవరం ఆర్డీవో మహేష్ రుజువు చేశారు. విద్య అనే పోరాటంలో ఎన్ని కెరటాలు ఎదురైనా, ఎదురెడ్డి తన లక్ష్యాన్ని సాధించుకున్నారు. సడలని సంకల్పంతో శ్రమించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. చదువు ముగించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో కూడా తమకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. ప్రస్తుత ధర్మవరం ఆర్డీవో చిత్తూరు జిల్లా, నగిరి మండలం, నంబాకం గ్రామం నివాసంగా ఉన్నారు. వీరి తండ్రి గోపాల్ రెడ్డి, అమ్మ సరోజమ్మ వ్యవసాయ కుటుంబంలో ఉంటూ కుమారుని చదివించారు. తన స్వగ్రామంలో ఐదవ తరగతి వరకు చదివి డిగ్రీ వరకు నగరిలో చదివారు. తాను చదువుతున్న సమయంలోనే సెలవుల్లో ఉపాధి హామీ కూలి పనులకు వెలుతూ మరోవైపు ఇంటి వద్ద పిల్లలకు ట్యూషన్లు చూపుతూ వచ్చిన డబ్బుతో ఫీజులు కట్టుకునేవారు. తదుపరి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం తిరుపతిలో పీజీ, సిహెచ్డి పూర్తి చేశారు. తన కుటుంబం పేదరికంలో ఉన్నా కూడా, చదువుపై ఉన్న పట్టుదలతో సొంతంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. పాలిటెక్నిక్ అధ్యాపకులుగా ఉద్యోగాన్ని కూడా సంపాదించారు. ఒకపక్క ఉద్యోగం చేస్తూనే గ్రూపువన్‌కు సిద్ధమయ్యారు. దీంతో తన పట్టుదలతో అదృష్టాన్ని వరించింది. 2022లో ఉత్తీర్ణత సాధించి ఆర్డిఓ ఉద్యోగాన్ని కైవసం చేసుకున్నారు. తదుపరి విజయవాడలో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహించి, అక్కడ అందరి మన్ననలతో పాటు మంచి గుర్తింపు కూడా పొందారు. 2024 అక్టోబర్లో ధర్మవరం ఆర్డిఓగా విధులలో చేరారు. ధర్మవరం డివిజన్లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించిన అధికారిగా ఉన్నతాధికారుల వద్ద మంచి ప్రశంసలు కూడా పొందారు. తన సతీమణిని తనకన్నా పై హెూదాకు వచ్చేలోగా ప్రోత్సహిస్తున్నారు.

మరి పట్టుదల, కృషికి తోడు భర్త ప్రోత్సహిస్తుండడం భవిష్యత్తులో సతీమణి కూడా మంచి ఉన్నతాధికారిగా ఎంపిక అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. యువ కెరటంగా, నేటి యూత్ ప్రపంచంలో ఆర్డిఓగా ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో పాటు ప్రజలందరికీ చట్ట ప్రకారం న్యాయాన్ని చేకూర్చే విధంగా ముందుకెళుతున్నారు. వచ్చిన ఒక సంవత్సరంలోనే ధర్మవరం డివిజన్లో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారని తోటి ఉద్యోగులు ప్రశంసించారు. చదువుకు పేదరికం అడ్డంకి కాదు అని నిరూపించారు. అందుకే తన రెవెన్యూ డివిజన్లోని నూతనంగా చేరిన ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తూ రెవెన్యూ డివిజన్‌కు జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చేందుకు విశేష కృషి చేయడం గమనార్హం.

స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రెడ్డివారి మంజునాథ్

మిత్రుల ఘన సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ్ ఆంధ్ర మిషన్ డైరెక్టర్‌గా రెడ్డివారి మంజునాథ్‌ని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి ఈ సందర్భంగా ఆదివారం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంజునాథని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు, పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. మంజునాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నన్ను గుర్తించి రాష్ట్రస్థాయిలో పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఈ పదవి రావడానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఎంతగానో కృషి చేశారని ఆమె నాకు చేసిన కృషికి ఎల్లప్పుడు కృతజ్ఞతలుగా ఉంటానని తెలుగుదేశం పార్టీకి కృషి చేస్తానని మంత్రి సవితమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్, గోపాల్, శివ నాయక్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన లేపాక్షి ఆలయ చైర్మన్

విశాలాంధ్ర-హిందూపురం: అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హిందూపురం జర్నలిస్టు రాజగోపాల్‌కు లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందనందన్ స్వామి ఆర్థిక సాయం అందించారు. ప్రెస్ క్లబ్లో తన జన్మదినం జరుపుకున్న అనంతరం, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రాజగోపాల్ ఆరోగ్య వైద్య ఖర్చులకోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.

రిటైర్డ్ హైకోర్టు ఉద్యోగికి నివాళి

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని బి.టి.పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హైకోర్టు ఉద్యోగి బసవరాజ్ (71) రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, మడకశిర ఆసుపత్రి కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి టిడిపి నాయకులు రాజేంద్రప్ప తిమలాపురం కృష్ణప్ప భీమరాజు బల్లె కట్టే ఈరన్న, రాజేంద్రప్ప, నివాళులర్పించారు.

బుక్కపట్నం బాలుర పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు జగదీష్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ఆటల పోటీలలో 23 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక అయిన సందర్భంగా బుక్కపట్నం పాఠశాలకు 2024-25 విద్యాసంవత్సరానికి స్కూల్ ఆఫ్ స్పోర్ ఎక్సలెంట్ అవార్డుకు అయిందని తెలిపారు. 75 సంవత్సరాల పాఠశాల చరిత్రలో ఈ అవార్డు రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఆగష్టు 29న ప్రముఖ మాజీ హాకీ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ జగదీశ్, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు 2025 స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెంట్ అవార్డును కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: కూటమి పదవుల్లో భాగంగా శనివారం ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్‌గా జనసేన పార్టీ తరపున ఎన్నికైన భవాని రవికుమార్‌కు గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్‌లో గోరంట్ల జనసేన నాయకులు కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, పెనుకొండ నియోజకవర్గం నాయకుడు అనిల్ కుమార్, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్, వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, మండల నాయకులు రాఘవేంద్ర, గాజుల రమేష్, శ్రీనివాసులు, శ్రీరాములు, గోవిందప్ప, శివ, దేవుల చెరువు రమేష్, మునింద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధం వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర-ధర్మవరం: వినాయక చవితి పండుగ సందర్భంగా ధర్మవరం పట్టణంలో అధిక సంఖ్యలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. రెండు రోజులుగా నిమజ్జనా కార్యక్రమాలు భక్తాదులు, నిర్వాహకులు నడుమ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దాదాపు ఐదు గంటల పాటు గంధం వినాయకుడు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని కేశవ నగర్ నందు చేనేత ఎర్రజోడు లోకేష్, ఎర్రజోడు చంద్ర కలసి 160 కేజీల గంధం వినాయకుని ఏర్పాటు చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా అధిక సంఖ్యలో భక్తాదులు వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు కూడా నిర్వహించుకున్నారు. అనంతరం లోకేష్, చంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా గంధంతో వినాయకుడిని తయారు చేస్తున్నామన్నారు. వినాయకుడికి పసుపు, కుంకుమ, పండ్లు, గరిక, ప్రీతికరమైన ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించామన్నారు. ప్రత్యేక అలంకరణతో గంధం వినాయకునికి, లక్ష్మి, సరస్వతికి పూజలు చేశారు. ఆదివారం గంధం వినాయకుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ వినాయకుని ట్రాక్టర్ పై ఉంచి పట్టణంలోని కేశవ నగర్, తేరు బజారు, అంజిమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీనగర్, కదిరి గేటు, శివానగర్ వరకు గంధం వినాయకుడని ఊరేగించారు. చిన్నారులు, మహిళలు, యువకులు ఒకరికొకరు రంగులు పూసుకొని, డాన్సులు చేస్తూ నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు. గంధం వినాయకుని నిమజ్జనం కొరకు రోజ్ వాటర్ ను ఉపయోగించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో లోకేష్, చంద్ర వారి కుటుంబ సభ్యులు, కేశవ నగర్ ప్రజలు, స్నేహితులు పాల్గొన్నారు.

హైందవ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రపంచ దేశాలకు మార్గదర్శకమైన హైందవ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామదండు నిర్వాహకులు అన్నా లక్ష్మీనారాయణ, కల్లుమడి సుకుమార్, చౌట్టిపల్లి వినేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఆదివారం రామదండు ఆధ్వర్యంలో ప్రతి హిందువుని ఇంట్లో శ్రీరామ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 38వ ఆదివారం బురుజు వీధిలోని గ్రంథే శ్రీనివాసులు నివాసంలో రామదండు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విదేశీ మోజులో పడి ఎంతో విశిష్టత కలిగిన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోతున్నారని, ఇలాంటి తరుణంలో నేటి తరానికి మన భారతదేశం యొక్క విశిష్టతను సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు రామదండు ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఒక హిందువు ఇంట్లో శ్రీరామ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో రామదండు ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పలువురు రామదండు భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 1, సెప్టెంబరు 2025

బొజ్జ గణపయ్య లడ్డూ ప్రసాదాలకు వేలం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పలుచోట్ల గత కొన్ని రోజులుగా అన్ని వార్డులలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా ఆనవాయితీగా వస్తున్న లడ్డూ వేలాన్ని కూడా ఆసక్తి గల భక్తులు వేలంపాట పాడి లడ్డును దక్కించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని శారద నగర్‌లో వినాయకుని లడ్డుకు వేలం నిర్వహించగా శంకర్ నాయక్ దంపతులు లక్షకు దక్కించుకున్నారు. అదేవిధంగా చంద్రబాబు నగర్‌లో వేలం పాటలో ఎల్ బాలు నాయక్ రూ.41,000 లతో లడ్డును దక్కించుకున్నారు. మొత్తం మీద వినాయకుని యొక్క భక్తికి నిదర్శనంగా ఈ లడ్డు వేలం పాట నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఏది ఏమైనా దేశమంతటా హిందువులు పవిత్రంగా జరుపుకునే పండుగలు వినాయక చవితి పండుగ ఒకటి అని, ఇది హిందూ ఐకమత్యాన్ని తెలియజేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

ఆర్‌ఎస్‌ఎస్ శత సంవత్సర ఉత్సవాలను జయప్రదం చేయండి

ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం : అక్టోబర్ 4వ తేదీన విజయదశమి రోజున ఆర్‌ఎస్‌ఎస్ శత సంవత్సర ఉత్సవాలను ఆర్‌ఎస్‌ఎస్ స్వయంసేవ సంఘం వారు, ప్రజలు విజయవంతం చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహకార దర్శి శరత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి ఉత్సవాల ప్రాధాన్యతను తెలుపుతూ విజయపథంలో నడుపుతామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ శత సంవత్సర ఉత్సవాలు విజయవంతంగా జరుగుతాయన్నారు. కావున స్వయంసేవకులు సంసిద్ధమై విజయవంతంగా నిర్వహించేలా సహాయ, సహకారాలు అందించాలని తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఆర్.రామకృష్ణ నాయక్ ఎంపిక..

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం పట్టణానికి చెందిన మునిసిపల్ ఉపాధ్యాయులు ఆర్. రామకృష్ణ నాయక్ శ్రీ సత్యసాయి జిల్లా, పరిగి మండలం లోని జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల సేవా మందిర్ నందు జరిగిన జిల్లా యుటిఎఫ్ సమావేశంలో ఆర్. రామకృష్ణ నాయక్ను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తానని, మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలతో పాటు అన్నీ ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయుల సమస్యల సాధనకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రామక్రిష్ణ నాయక్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక పట్ల రాష్ట్ర కార్యదర్శి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డితో పాటు, ధర్మవరం యుటిఎఫ్ జోన్ నాయకులు లక్ష్మయ్య, అమర్‌నారాయణ రెడ్డి, సకల చంద్రశేఖర్, సురేష్, రమేశ్, సాయి గణేష్, ఆంజనేయులు, రామాంజనేయులు, రాంప్రసాద్, నాగి రెడ్డి, హరి శంకర్, మేరీ వరకుమారి, లతాదేవి, నాగేంద్రమ్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల పరిధిలోని కోడపగానిపల్లి, ఇల్ల వెంకటం పల్లి, తలమర్ల, బంగారు చైన్ పల్లి, గ్రామాలలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోస పింఛన్లను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పంపిణీ చేయనున్నారని. మండల కన్వీనర్ రామకృష్ణ, తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పింఛన్ల పంపిణీలో కూటమి నాయకులంతా పాల్గొనండి

సింగల్ విండో అధ్యక్షులు గణేష్

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండల వ్యాప్తంగాసెప్టెంబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులందరూ సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అమరాపురం మండలం సింగల్ విండో అధ్యక్షులు గణేష్ ఆదివారం ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,సెంట్రల్, పోలి?ట్‌బ్యూరో సభ్యులు,ఎమ్మెల్యే ఇంచార్జి లు పార్లమెంట్ అధ్యక్షులు మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు డివిజన్, వార్డు అధ్యక్షులు క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు అబ్జర్వర్ అనుబంధ సంఘ అధ్యక్షులు ఇతర అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలి. స్థానిక మంత్రి ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పార్లమెంట్ అధ్యక్షులు ఇన్‌చార్జ్‌లు తమ నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసి (టెస్ట్ మోనియల్స్) సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సూచించినట్లు ఆయన తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి వైర్ చోరీ

విశాలాంధ్ర, కనేకల్ : కనేకల్ మండల పరిధిలోని గంగలాపురం గ్రామంలో పొలంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌లోని పగులగొట్టి లోపల ఉండే రాగి వైరును దొంగలించారు. దీని వలన రైతులకు మోటర్లాడక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి వైరులను దొంగలించుతున్న దొంగలు గతంలో కూడా చాలాసార్లు దొంగలించారు. అధికారులు దొంగలను పట్టుకొని ప్రజలకు అన్నం పెట్టే రైతుకు అండగా నిలబడాలని మరోసారి మండలంలో ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి వైరు దొంగతనాలు కాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఎస్టిమేషన్ వేసిపై అధికారులకు నివేదిక అందిచ్చామని రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ రైతులకు అందిస్తామని ఏఈ శంకర్ నాయక్ తెలిపారు.

ఎంఈఓల బదిలీలు చేపట్టరా...?

- విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల ఆవేదన
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి

విశాలాంధ్ర-కదిరి : 2017 నుండి ఎలాంటి బదిలీలు లేకుండా కొనసాగుతున్న ఎంఈఓలను బదిలీలు చేపట్టడానికి విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులతో పాటు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి కోరుతున్నారు. ఎంఈఓల బదిలీలు చేపట్టకపోవడంతో విద్యావస్త గాడి తప్పుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని శాఖల్లో బదిలీలు జరుగుతుంటే కేవలం విద్యా శాఖకు మాత్రం మినహాయింపు దేనికని ప్రశ్నిస్తున్నారు. రకరకాల సాకులు చూపించి ఎంఈఓల బదిలీలను వాయిదా వేయడం దారుణమని మేధావి వర్గాల విమర్శలు లేకపోలేదు.

గాడితప్పిన విద్యావ్యవస్థ..

దీర్ఘకాలికంగా మండలంలో తిష్ట వేసిన ఎంఈఓల వలన విద్యారంగం గాడితప్పిందని.. తల్లిదండ్రులు అంటున్నారు. గతంలో మండలానికి ఒక ఎంఈఓ ఉండేవారు. వైసిపి ప్రభుత్వం ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓల వ్యవస్థను తీసుకువచ్చింది. దీంతో ప్రతి మండలంలో ఇద్దరు ఎంఈఓల మధ్య సఖ్యత ఉన్నచోట విద్యా కార్యక్రమాలు సజావుగా జరిగేవి. ఒకరు అడ్మినిస్ట్రేషన్, మరొకరు అకాడమిక్ కార్యక్రమాలు చూసుకునేవారు. వైసిపి ప్రభుత్వం తీసుకు వచ్చిన ఇద్దరు ఎంఈఓల వ్యవస్థ చాలా మండలాలలో సఖ్యత లేక కొమ్ములాట్లకు దారితీస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం ప్రతి మండలంలో ఇద్దరు ఎంఈఓల వ్యవస్థను గురించి పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఒకటిన్నర సంవత్సరం పూర్తి కావస్తున్న గాడితప్పుతున్న విద్యావ్యవస్థను కాపాడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని సుదీర్ఘకాలం మండలాలలో పనిచేస్తున్న ఎంఈఓలను రాష్ట్ర విద్యా శాఖ ఆలస్యం చేయకుండా తక్షణం బదిలీల పక్రియను చేపట్టాలని కోరారు.

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీల రాష్ట్ర జట్టుకు ధర్మవరం బాలిక ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం : పంజాబ్ రాష్ట్రంలో లూథియానా నగరంలో సెప్టెంబర్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు జరిగే 75వ జూనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టుకు ధర్మవరం పట్టణానికి చెందిన బి.నీఖ్యశ్రీ ఎంపికైందని ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రెటరీ శెట్టిపి జయచంద్రా రెడ్డి తెలిపారు.

అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఈనెల ఆగస్టు 14 తేదీ నుండి 17 తేదీ వరకు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్స్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్‌బాల్ జట్టులో బి.నీఖ్యశ్రీ స్థానం సంపాదించి, రాణించి, నేడు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రెటరీ జయ చంద్రారెడ్డితో పాటు ధర్మాంబా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేదాపురం రామిరెడ్డి, సెక్రటరీ వాయల్పాడు హిదాయతుల్లా, కోచ్ సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం గ్రామీణ ప్రాంతాలలోనూ ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా డీ జేలు డప్పుల మోతతో నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 25 గ్రామాల్లో 25 వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు, ఆదివారం ఆఖరి రోజుతో మొత్తం మండల వ్యాప్తంగా అన్ని వినాయకులను నిమజ్జనం చేయాలని పోలీసులు కోరగా భక్తులు అందుకు స్పందించి నిమజ్జనాన్ని పూర్తి చేస్తున్నారు. భక్తులు ఆనందోత్సాహాలతో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు.

కోలాహలంగా వినాయకుడికి వీడ్కోలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: వినాయక చవితి పండుగ పురస్కరించుకుని కొలువు తీరిన వినాయకుడిని అట్టహాసంగా, కోలాహలంగా వీడ్కోలు పలికారు. మండల కేంద్రంలోని ఓంకార గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో కొలువు తీరిన అఖండ బ్రహ్మాండ వినాయకుని నిమజ్జనం గావించారు. ఐదు రోజుల పాటు పూజలందు కున్న వినాయకునికి శనివారం ఆటపాటలతో, బాణాసంచాలతో, కోలాటాలతో యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ నిమజ్జనం గావించారు. ఉట్టి కొట్టిన బందారుచెట్లపల్లి జట్టుకు రూ 10116 అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డు ప్రసాదం వేలంపాటలో ఎన్‌పి కుంట గ్రామానికి చెందిన వినయ్ రూ 84000 లతో దక్కించుకున్నారు. వ్యాపారవేత్త నరసింహారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వలిబాషా తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

బై బై గణపయ్య

విశాలాంధ్ర-గుడిబండ: వినాయక చవితి పండుగ పురస్కరించుకుని

కొలువు తీరిన వినాయకుడిని అట్టహాసంగా,కోలాహలంగా పలు గ్రామాలలో శ్రీ సిద్ధి వినాయకునికి వీడ్కోలు తెలిపారు. మండలంలోని గుడిబండ చిగతర్పి,పళారం,మండలపల్లి గ్రామాలలో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ క్రమంలో వినాయక సేవా సమితి ల ఆధ్వర్యంలో కొలువు తీరిన అఖండ బ్రహ్మాండ విఘ్నేశ్వరుడికి గత ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న గణపయ్యకు బై బై గణేష అంటూ ఆదివారం ఆటపాటలతో,బాణాసంచాలతో,కోలాటాలతో యువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ గణపయ్య కు నిమర్జనం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడిబండ ఎస్సై రాజకుల్లయప్ప వారి సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

2న వైఎస్ఆర్ వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అమరాపురం : మండల కేంద్రంలో సెప్టెంబర్ 2 వ తేదీన వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టబోయే వైయస్సార్ వర్ధంతిని విజయవంతం చేయాలని సర్పంచ్ వాగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, కో ఆప్షన్ మెంబర్లు ముఖ్యమైన నాయకులు, డీలర్లు వైఎస్ఆర్సిపి అభిమానులు అత్యధిక సంఖ్యలో 2 వతేదీ ఉదయం 9 గంటలకు అమరాపురంలోని వైఎస్ఆర్ సర్కల్ కు చేరుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, అమరాపురం మేజర్ పంచాయతీ తెలిపారు.

వైఎస్ఆర్ వర్ధంతికి తరలిరండి

విశాలాంధ్ర-గుడిబండ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘంతం చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు డీఎల్ యంజార్ గౌడ్ వైసీపీ శ్రేణులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం ఆవరణంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలు నాయకులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు అలాగే ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్ లు ఎంపీటీసీలు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి..

మానవతా సంస్థ అధ్యక్షుడు జగ్గా వేణుగోపాల్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరచాలని మానవతా సంస్థ అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్ తెలిపారు. సోమవారం శివానగర్లోని శివాలయం కాంపౌండ్‌లో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మానవతా సంస్థ ఆశయాల గురించి సేవా కార్యక్రమాలు గురించి సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి, ఉపాధ్యక్షులు మంజునాథ్, డైరెక్టర్లు జింక చిన్నప్ప, సోమేశ్వర రెడ్డి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవతా సంస్థలో సభ్యత్వం లేని వారు సభ్యత్వం తీసుకోవాలని, ఎక్కువ సంఖ్యలో సభ్యులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. సంస్థ డైరెక్టర్ , సత్యసాయి జిల్లా యోగ అధ్యక్షులు సోమేశ్వర రెడ్డి మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో అందరూ కలిసి రావాలని, యోగసాధన నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఏదైనా సేవా కార్యక్రమాల ఆవశ్యకత ఉన్నట్లయితే తెలపాలని సంస్థ కార్యవర్గ సమావేశంలో చర్చించిన తరువాత అవకాశం ఉన్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శివానగర్‌లో నివసించే మానవతా సభ్యుడు, సంస్థ కార్యక్రమాలలో చేదోడుగా ఉంటున్న ఎస్.విష్ణుమాయను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యుడు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా సంద్దిరెడ్డి ఎన్నికైనందుకు సత్కారం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు సందరెడ్డి శ్రీనివాసులు బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా అనంతపురం జిల్లా బిజెపి ఆద్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ సంధి రెడ్డి శ్రీనివాసులు విద్యార్థి ధశ నుంచే ప్రజా అందోళనలు చేపట్టారని అదేవిధంగా ప్రభుత్వ ఆయిల్ పండ్, ఆయిల్ సీడ్స్ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం, వారి హక్కుల కోసం కలసి వచ్చే వామపక్ష పార్టీలతో ఉద్యమం నడిపించి విజయం సాధించాడన్నారు. అంతే కాకుండా గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లును 1990 దశకంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లాకౌట్ చేస్తే ఆ పోరాటానికి బిజెపి తరుపున సంపూర్ణ మద్దతు ఇచ్చారని కొనకొండ్ల రాజేష్ సత్కార్యము సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సేల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

వీరశైవ రాష్ట్ర కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలికి సన్మానం

విశాలాంధ్ర-కణేకల్లు: వీర శైవ ఆంధ్రప్రదేశ్ మహిళా కార్పొరేషన్ అధ్యక్షురాలు గా నూతనంగా ఎన్నికైన తుల్జాపూర్ స్వప్నకు కనేకల్ మండలం వీరశైవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం వారి స్వగృహం నందు నూతన అధ్యక్షురాలు శ్రీమతి స్వప్న దంపతులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరశైవ కార్పొరేషన్ ద్వారా ఎన్నికన్నా స్వప్నకు పలువురు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో వీర శైవ లు చాలా వెనకబడి ఉన్నారని వీరికి ప్రత్యేకంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి వీరశైవ లింగాయతి కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కణేకల్ అఖిల భారత వీరశైవ సంఘం అధ్యక్షుడు దండిన చిదానంద, నేషనల్ కమిటీ మెంబర్ మరియప్ప, శరవన్న గౌడ,మహేష్ గౌడ, మృత్యుంజయ స్వామి, పెండేకల్ నాగరాజు, మంజునాథ,బజాజ్ షోరూం తిప్పేస్వామి, పలువురు వీరశైవ సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

అప్పుల భారంతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- కళ్యాణ దుర్గం: కుటుంబ పోషణ కోసం రకరకాల వ్యాపారాలు చేసి నష్టాలు పాలైన మఠం శ్రీకాంత్ (52) అనే వ్యక్తి తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఆది వారం ఉదయం కళ్యాణదుర్గం పట్టణంలో జరిగిన ఈ సంఘటన విషాదాన్ని నింపింది. పట్టణంలో ఎస్టిడి నిర్వహకుడిగా మూడు దశాబ్దాల పాటు అందరికీ సుపరిచితుడుగా ఉంటూ ప్రైవేట్ ఏజెంట్ చిట్స్ నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులు పాలైనట్లు స్నేహితులు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో భార్య, కుమారుడు, కుమార్తెలతో సరదాగా మాట్లాడుతూ ఉండగానే మేడపై నుండి కింద ఇంట్లోకి వచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఎంతసేపటికి కనిపించకపోవడంతో భార్యాపిల్లలు కింద ఇంట్లో చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిన శ్రీకాంత్‌ను కిందకు దించి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు పోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ద్వారా ఫిర్యాదు అందడంతో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.